జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 23 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6

## రెండోసారి సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివ రావు



- మేడ్చల్ లో ముగిసిన సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభలు
- కొత్తగూడెం ఎమ్మెల్యేకు మరోసారి బాధ్యతలు
- కార్యకర్తలలో ఉత్సాహం – పార్టీ బలోపేతంపై విశ్వాసం
- కార్మిక, రైతు ఉద్యమాలకు కొత్త ఊపు

2వ...







# అడ్డూ... అదుపులేని... అడ్డగోలు వ్యాపారం

## మార్వాడీ గో బ్యాక్...

మార్వాడీ.. గో బ్యాక్ ఎందుకు ఇంతలా వ్యాపారులతో పాటు ప్రజలు సైతం నినాదిస్తున్నారు.. చిన్నగా వ్యాపారాన్ని ప్రారంభిస్తున్న మార్వాడీలు వ్యవస్థను శాసించే స్థాయికి ఎలా ఎదుగుతున్నారు.. వారి వ్యాపార సామ్రాజ్యాన్ని పల్లె.. పట్నం అనే తేడా లేకుండా ఎలా విస్తరిస్తున్నారు.. స్థానిక వ్యాపారాలకు అంతుచిక్కని రహస్యం వీరి దగ్గర ఏముంది.. ప్రజాజ్యోతి విశ్లేషణాత్మకథనములో తెలుసుకుందామా... ఇక్కడ ఒక విషయం గురించి చెప్పదలుచుకున్నాం... వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారనో ..ఆదాయాన్ని సంపాదించుకుంటున్నారని కాదు.. అసలు ఏం జరుగుతుందనేది చర్చించదలుచుకున్నాం...

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / టేకులపల్లి, ప్రజాజ్యోతి

2 లో..

- నమ్మకంగా అమ్మేస్తున్నారు...!
- ధరలు తక్కువ చూపిస్తారు... నాణ్యత మాత్రం చెప్పలేం
- స్థానిక వ్యాపారులైతే నిలదీస్తాం... వారిని ఏమని అడుగుతాం
- పల్లె ...పట్నం తేడా లేకుండా విజృంభిస్తున్న మార్వాడీలు

## పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు
- సీతారాంపురం గ్రామసభకు హాజరైన జిల్లా కలెక్టర్

2వ...

## 424.950 కేజీల గంజాయి పట్టివేత



- గంజాయి విలువ రూ. 2.12 కోట్లు
- లారీ సీజ్, ఇద్దరు అరెస్ట్

2వ...

## చర్లలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పర్యటన



- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

2వ...

## రెండోసారి సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లాలో ఆగస్టు 20 నుంచి 22 వరకు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాలుగవ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సాంబశివరావు రెండోసారి బాధ్యతలు చేపట్టడంపై రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బలహీన వర్గాల సమస్యల పరిష్కారం, కార్మిక–రైతు ఉద్యమాలకు ఆయన చేసిన కృషి గణనీయమని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు అఖండ పోరాట పంథాలో తన ప్రయాణం కొనసాగించిన సాంబశివరావు ఎన్నిక కావడం వల్ల పార్టీ బలోపేతానికి కొత్త ఊపిరి వస్తుందని మహాసభల్లో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

## పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం




**పినపాక, ఆగష్టు 22(ప్రజాజ్యోతి):** పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం పనుల జాతరలో భాగంగా పినపాక మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేశ్.వి.పాటిల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతారాంపురం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామన్నారు.నియోజవర్గ అభివృద్ధి, పల్లెల్లో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులు, తాగునీరు, సాగునీటి వనరుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. విద్య, వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు, ఏపీవోలు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని గ్రామ సభల్లో గతేడాది చేపట్టిన జీపీ, అంగన్వాడీ భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సిగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్లు, పశువుల కొట్టాలు, కోళ్ల షెడ్లు తదితర పనుల వివరాలతోపాటు ఆయా పనులు చేపట్టడం ద్వారా గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగ కూలీలను, మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు,తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ ,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు... ఎస్ ఐ మధుప్రసాద్

- **అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**

**ములకలపల్లి, ఆగస్టు 22,ప్రజాజ్యోతి:** అనధికార ఇసుక ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తిపై మంగళవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. .ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంపగూడెం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి, సదరు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అడ్డు...అదుపులేని అడ్డగోలు వ్యాపారం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి/ టేకులపల్లి, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** మార్వాడీ..గో బ్యాక్ ఎందుకు ఇంతలా వ్యాపారులతో పాటు ప్రజలు సైతం నినాదిస్తున్నారు.. చిన్నగా వ్యాపారాన్ని ప్రారంభిస్తున్న మార్వాడీలు వ్యవస్థను శాసించే స్థాయికి ఎలా ఎదుగుతున్నారు.. వారి వ్యాపార సామ్రాజ్యాన్ని పల్లె.. పట్నం అనే తేడా లేకుండా ఎలా విస్తరిస్తున్నారు..స్థానిక వ్యాపారాలకు అంతుచిక్కని రహస్యం వీరి దగ్గర ఏముంది..ప్రజాజ్యోతి విశ్లేషణాత్మకథనములో తెలుసుకుందామా... ఇక్కడ ఒక విషయం గురించి చెప్పదలుచుకున్నాం... వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారనో ..ఆదాయాన్ని సంపాదించుకుంటున్నారని కాదు.. అసలు ఏం జరుగుతుందనేది చర్చించదలుచుకున్నాం...

ఒకప్పుడు పెద్ద పట్టణాలకే పరిమితమైన మార్వాడి వ్యాపార సామ్రాజ్యం నేడు మారుమూల పల్లెలకు సైతం పాకింది. గ్రామాలకు చేరిన ఇ వ్యవస్థ మూలంగా గ్రామాలలో ఎన్నో ఏళ్లుగా సోదర భావంతో వ్యాపారాలను సాగించుకుంటున్న స్థానిక వ్యాపారుల.. ప్రజల మధ్యన ఒకరకమైన భేదభావాన్ని సృష్టించినట్లు అయిందని కొందర విశ్లేషకుల వాదన. ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంతోపాటు అనేక మండల కేంద్రాలలో రెడీమేడ్, ఎలక్ట్రానిక్స్ , మార్బుల్స్, టైల్స్, ఆటో స్పేర్స్, పెయింట్ ,ఫ్యాన్సీ, వుడ్ వర్క్, మొబైల్ వంటి షాపుల నుండి బేకరీ, స్వీట్స్, చాట్ బండర్ షాపుల వరకు అన్నిటినీ నేడు మార్వాడీలు నిర్వహిస్తున్నారు.

### నమ్మకంగా అమ్మేస్తున్నారు...

సహజంగా స్థానిక వ్యాపారులతో పోల్చుకుంటే ఏ రంగంలో అయినా మార్వాడీలు విక్రయించే వస్తువుల విషయంలో ఖరీదు తక్కువగానే ఉంటుంది .ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు తక్కువకు వస్తుందన్న ఆలోచనతో నాణ్యతను పట్టించుకోకుండా వస్తువులు కొనుగోలు చేసి నష్టపోతున్నారన్న వాదన ఉంది. అంతేకాకుండా మార్వాడీలు దిగుమతి చేసుకునే అనేక రకాల వస్తువులకు జీరో టాక్స్ పై దిగుమతి చేసుకుంటున్నారని తద్వారా బ్లాక్ మార్కెట్ను ప్రోత్సహిస్తున్నారని, అందువలనే రేటు తక్కువకి ఇస్తున్నారని కొందరు స్థానికులు వాపోతున్నారు.

### స్థానిక వ్యాపారులైతే ప్రశ్నిస్తాం.. వారిని ఏమని అడుగుతాం..

ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఆ వస్తువుకు సంబంధించిన నాణ్యతను ఇబ్బందులు ఎదురైతే స్థానిక వ్యాపారులను నాణ్యత విషయంలో ఎందుకు ఇలా జరిగిందని ప్రశ్నిస్తాం.. మార్వాడీలను ప్రశ్నించే అవకాశమే లేదు ఒకవేళ ప్రశ్నిస్తే వారి నుంచి సమాధానం రాకపోగా ప్రశ్నించే వారిని ఎదురు వాదించటం కొన్నిసార్లు దాడులకు దిగటం కూడా ఈ మధ్య అనేకచోట్ల జరుగుతుంది. ఇటువంటి సంఘటనలను చూసే మార్వాడి గో బ్యాక్ అనే నినాదం బలంగా ప్రజల్లో చర్చకు దారితీస్తుంది అనేది విశ్లేషకుల మాట

### హోల్ సేల్ వ్యాపారాలు అన్ని వారివే..

రాష్ట్రస్థాయిలో హోల్ సేల్ వ్యాపారులు సైతం మార్వాడీలు ఎక్కువగా ఉండటంతో వారికి ఇచ్చే రేటుకు స్థానిక వ్యాపారులకు ఇవ్వకపోవడంతో స్థానిక వ్యాపారులు కొందరు వ్యాపారాలను కొనసాగించలేకపోతున్నారు.. ఇదే అదునుగా భావించి దాదాపు అన్ని వ్యాపారాలలో వాళ్ళు పాతుకుపోయారు.వారి వల్ల స్థానిక వ్యాపారులకు ఆర్థికంగా దెబ్బతిన్నారు.కంపెనీ ఐటమ్స్ అని చెప్పి నాసిరకం వస్తువులను తక్కువ ధరకు ఇస్తున్నారు.ఇలా కొనసాగితే కొన్నాళ్ళకు మార్వాడి సేట్ల దగ్గర బానిసలాగా బతికే రోజు దగ్గర్లోనే ఉందనేది స్థానిక వ్యాపారుల ఆవేదన. స్థానిక వ్యాపారస్తులను బతికించాలని ఎన్నో విధాలుగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టినా విఫలమవుతుండటంతో ఏమి చేయలేక వ్యాపారం జరగక, వ్యాపారం కోసం చేసిన అప్పులు కట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఎవరి ఇష్టం వాళ్ళది,ఎవరు ఎక్కడైనా కొనే స్వేచ్ఛ ఉంది.కానీ,కొనే ముందు ఒకసారి ఆలోచించండి అంటూ వ్యాపారస్తులు ప్రజలను కోరుకుంటున్నారు. కట్టడి చేయాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా వీరి వ్యాపారాలను అరికట్టే దిశగా ఆలోచించాలి ప్రజాప్రతినిధులను, అధికారులను స్థానిక వ్యాపారులతో పాటు ప్రజలు కోరుకుంటున్నారు. ఇక చివరగా, మార్వాడీల అక్రమ వ్యాపార సామ్రాజ్యపు నీడలో స్థానిక వ్యాపారులు అణగారిపోతున్నారన్న వాస్తవం స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పల్లె, పట్నం తేడా లేకుండా విస్తరిస్తున్న ఈ ఆధిపత్యం స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందన్న ఆవేదన కూడా గట్టిగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి మనోవేదన, ఆర్థిక సంక్షోభం లాంటి అంశాలతో విశ్లేషణాత్మక కథనాల ద్వారా మరింత లోతుగా వెలుగులోకి తెచ్చే కర్తవ్యాన్ని ప్రజాజ్యోతి కొనసాగిస్తుంది.

## 424.950 కేజిల గంజాయి పట్టివేత



**టేకులపల్లి, ఆగష్టు22, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పి ఎన్. చంద్రభాను ఆదేశాల మేరకు టేకులపల్లి ఎస్సై ఎ. రాజేందర్ పోలీస్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం వెంకట్యాతండ గ్రామ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆర్జె 06జిసి 0833 నెంబర్ గల టాటా 10 టైర్ల లారీపై అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా 424.950 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు డీఎస్పీ చంద్రబాను తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలను వెల్లడించారు. ఒడిశా నుంచి రాజస్థాన్ కు గుట్టుచప్పుడు కాకుండా 424.950 కేజిల గంజాయి భద్రాచలం వైపు నుంచి టేకులపల్లి మీదుగా తరలిస్తున్న క్రమంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా లారీ క్యాబిన్లో సీట్ల కింద




గంజాయి ప్యాకెట్లను నింపి ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి తరలిస్తున్న ప్రభులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్ లను విచారించగా ఒడిస్సా నుంచి రాజస్థాన్ కు తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారుగా రూ. 2.12 కోట్లు ఉంటుందని తెలిపారు. గంజాయి తరలించేందుకు లారీ కిరాయి రూ. 2 లక్షల, డ్రైవర్ కు రూ. 20 వేలు ఆశ చూపించి అడ్డదారిలో తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రధాన సూత్రధారులు రాంబాబు, నారాయణ గుర్జర్ లు పరారీ లో ఉన్నారన్నారు. పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈజీ మనీ కోసం అలవాటు పడిన యువత ఎంత పనికైనా దిగజారుతున్నారన్నారు. కుటుంబాలను విషాదంలో నింపడం తప్పవేరే పనిలేదని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన బిఎన్ఎస్ కొత్త చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని పేర్కొన్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తే నిందితులతో పాటు కుటుంబం కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. మీ చుట్టుపక్కల గంజాయి సేవించినట్లు తెలిస్తే తప్పకుండా పోలీసులకు సమాచారం ఇచ్చి గంజాయి నిర్మూలనకు మీ వంతు సాయం చేయాలని కోరారు. వెంకట్యా తండలో వాహన తనిఖీల్లో గంజాయి పట్టుకున్న పోలీసులు, సిసిఎస్ సిబ్బందిని డిఎస్పీ చంద్రబాను అభినందించారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ రాజేందర్,బోడు ఎస్ఐ పి. శ్రీకాంత్, సిసిఎస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చర్లలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పర్యటన



**చర్ల , ఆగష్టు22:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పర్యటించారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా తొలుత చర్ల మండలం రాళ్ల గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భగా అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం చర్ల మండలంలో జంగాలపల్లి గ్రామం అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణాలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగ పాల్గొని కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. అదేవిధంగా చర్ల మండల అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ చర్ల మండల అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చర్ల మండలం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ ఉన్నామని దానిలో భాగంగానే శుక్రవారం చర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమాలలో చర్ల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల ప్రజలు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల తనిఖీలు

- పలువురికి నోటీసులు జారీ
- రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి
- అనుమతులు లేని బయో ఉత్పత్తులు అమ్మితే చర్యలు
- మండల వ్యవసాయ అధికారి ఏ. లావణ్య





**చర్ల, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం వ్యవసాయ అధికారులు భద్రాచలం ఏ డి ఏ బి. సుధాకర్ చర్ల మండల వ్యవసాయ అధికారి ఏ .లావణ్య మండలంలోని పలు ఎరువులు పురుగుమందుల దుకాణాల పై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు చర్ల, అంజనాపురం, ఆర్ కొత్తగూడెం, చిన్న మిడిసి లేరు గ్రామాలలో ఎరువులు పురుగుమందు షాపులను తనిఖీలు చేశారు. ఈ తినిఖిలలో కొంతమంది డీలర్ల వారి వద్ద ఉన్న రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం గుర్తించటం జరిగింది .ఈ కారణంగా సంబంధిత దుకాణాలకు స్టాప్ సేల్ నోటీసులు జారీ చేయటమైనది. ఈ విషయం పై శుక్రవారం చర్ల రైతు వేదిక నందు మండలం లోని ఇన్పుట్ డీలర్స్ అందరికి మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసారు . దుకాణాలలో అనుమతులులేని బయో ఉత్పత్తుల విక్రయం నిలిపివేయాలని , స్టాక్ రిజిస్టర్లు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టమైన సూచనలు ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ అధికారి ఏ డి ఏ బి. సుధాకర్, చర్ల మండల వ్యవసాయ అధికారి ఏ. లావణ్య మండలం లోని పురుగుమందుల ఎరువులు షాపు లు యజమానులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత...ఆందోళనలో అన్నదాత..

- మండలంలో అందుబాటులో లేని యూరియా
- ఎరువుల కోసం అన్నదాతల ఎదురుచూపు
- సమయానికి యూరియా దొరకక రైతన్నల ఇక్కట్లు
- అందుబాటులో ఉన్న అరకొర ఎరువులకై బారులు తీరుతున్న రైతన్నలు





**చర్ల, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎరువుల కొరత చర్ల మండలంలో కూడా దర్శనమిస్తుంది ఒకపక్క వర్షాలు విస్తారంగా పడుతూ ఉండటంతో రైతన్నలందరూ పంటలు సాగు మొదలు పెట్టుకున్నారు .ఈ సందర్భంగా పంటలు పండేందుకు యూరియా ఎరువులను రైతులు తమ పొలాల్లో వేసుకోవాలి. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎరువుల కొరత చర్ల మండలంలో కూడ ఉండటంతో యూరియా కొరతతో ఆందోళనలో అన్నదాతలు ఉన్నారు .చర్ల మండలంలో ఎక్కడ ఎరువులు లేక కేవలం సత్యనారాయణపురం లో ఉన్న సొసైటీలో మాత్రమే అరకొరగా ఎరువులు ఉండటంతో అన్నదాతలు యూరియా ఎరువుల కోసం బారులు తీరి ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎరువుల కోసం గంటల తరబడి నుంచున్న ఎరువులు అన్నదాతకి అందని పరిస్థితి ఉన్నదని అని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా చూస్తామని చెబుతున్న చర్లలో ఎరువులు కొరతతో రైతన్నలు ఏం చేయాలో తెలియని పరిస్థితులలో ఉన్నారని మండల రైతులు వాపోతున్నారు .ఒక పక్క ఎరువుల ధరలు పెరగడం మరోపక్క విత్తనాలు ధరలు పెరగడంతో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు అని రైతులు చెపుతున్నారు . భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం .వెంకట్రావు చొరవ తీసుకొని చర్ల మండలంలో ఎరువులు కొరత లేకుండా ప్రతి ఒక్క రైతుకు ఎరువులు యూరియా అందే విధంగా చూడాలని చర్ల, సత్యనారాయణపురం లో అన్నిచోట్ల ఎరువులు అందుబాటులో ఉండేలాగా చొరవ చూపించాలని రైతన్నలు కోరుతున్నారు. రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా రైతన్నలకు ఎరువులు అందే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా చర్ల మండల వాసులు కోరుతున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం చర్ల మండలంలో యూరియా కొరత ఉండటంతో చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ,కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలోని సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతరావు మాట్లాడుతూ రైతు సోదరులకు అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు రైతులకు కనీసం ఎరువులు కూడా అందించకుండా కనీసం ముందుచూపు లేకుండా యూరియా నిల్వలు పెట్టుకోకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ పూటకో ప్రకటనలతో రైతులను తీవ్ర గందరగోళంలోకి నెట్టివేస్తుంది అని అన్నారు . ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూరియా కొరతే లేదంటరూ యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడిన వారు రైతులే కాదని వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారు అని ఇప్పటికైనా రైతులను మభ్యపెట్టే మాటలు మానుకొని రైతులకు తక్షణమే యూరియా సరిపడ పంపిణీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ సూర్యనారాయణ రాజు దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు తడికల బుల్లెబ్బాయి నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్ మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంభతిని రాము బిసి సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఆంబోజి సతీష్ కుప్పాల నిరంజన్ కట్టం కన్నారావు సాదిక్ గాదంశెట్టి కిషోర్ ఎడ్ల రామదాస్ కోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భోజ్యా తండా - ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం





**పాల్వంచ (రూరల్ ), ఆగష్టు 22,ప్రజా జ్యోతి :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల–బోజ్యా తండా, పాల్వంచ మండలం పాఠశాలను శుక్రవారం నాడు పాల్వంచ మండలంల ఎంపీడీఓ విజయ భాస్కర్ ,పాల్వంచ మండల యం ఈ ఓ శ్రీరాం మూర్తి పునః ప్రారంభించటం జరిగింది.ఈ పాఠశాల గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు లేక మూత పడి యున్నది.పాల్వంచ మండల యం ఈ ఓ శ్రీరాం మూర్తి బోజ్యా తండా గ్రామము ఇంటింటి సర్వే నిర్వహించి,ఆ ఆవాసంలో పాఠశాలకు వెళ్ళగాలగే విద్యార్థాలను గుర్తించటం జరిగింది. శుక్రవారం బొజ్యా తండా పాఠశాలను పునః ప్రారంభించి 10 విద్యార్థాలను చేర్పించటం జరిగింది.ఈ పాఠశాల నిర్వహణకు వర్క్ అలాట్మెంట్ చేసి ఒక ఉపాధ్యాయుని కేటాయించటం జరిగింది.ఈ కార్యక్రమములు గ్రామపెద్దల ఉపేందర్,ఉపాధ్యాయులు భూక్యా శ్రీను,శ్రీనివాసరావు,రాజు,భిక్షం మరిము జై.గీత పాల్గొనటం జరిగింది.


# సీతాయి గూడెంలో ఉచిత వైద్య శిబిరం



**చంద్రుగొండ ఆగస్టు 22ప్రజా జ్యోతి :** ఈరోజు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక గారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం సీతయ్య గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించడం జరిగినది ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ జ్వరము సోకిన ప్రతి ఒక్కరూ అన్ని రకాలు రక్త పరీక్షలు చేయించు కోవడం ద్వారా ఖచ్చితమైన చికిత్సా ఇవ్వడానికి వీలవుతుందిఅని మరియు ప్రమాద లక్షణాలు లేకుండానే కోలుకోవచ్చునని తెలిపారు .మంచి ఆహారపు అలవాట్లు తేలికపాటి వ్యాయామాలు చేయడం ద్వారా రక్తపోటు మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చని మరియు 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు సాధారణ రక్త పరీక్షలు ఉప కేంద్ర ఆరోగ్య కార్యకర్త ల ద్వారా చేయించుకొని అవసరమైన చికిత్సలు తీసుకోవాలని తెలియజేసినారు మీ యొక్క ఇంటి పరిసరాలలో నీటి నిల్వలలు లేకుండా చూసుకోవాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు ఈ వైద్య శిబిరము నందు వైద్యురాలు డాక్టర్ ప్రియాంక గారు హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు ఎం ఎల్ హెచ్ పి హారిక ఆరోగ్య కార్యకర్త భవాని ఆశా కార్యకర్త నారాయణమ్మ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్యం చదువు ముఖ్యమే

- ఎంఈఓ నాగయ్య



**పినపాక, ఆగష్టు 22(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని ఎంఈఓ నాగయ్య అన్నారు.శుక్రవారంపినపాక మండలంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని తెలిపారు. ఇక నుంచి పైఅధికారులు నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. ఆయన మధ్యాహ్నం భోజనం వండుతున్న తీరును, పాఠశాలల పరిసరాలు, పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెనూ, వంట గదిని పరిశీలించారు. రోజువారి మెనూ ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల నుంచి భోజన నాణ్యతపై ఫీడ్ బ్యాక్ తీసుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సత్యాగ్రహ దీక్షకు బీసీలంతా కదలిరండి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు



**బూర్గంపహాడ్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి ):** సత్యాగ్రహ దీక్షకు బీసీలంతా కదిలి రావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు పిలుపునిచ్చారు. బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగే సత్యాగ్రహ దీక్షకు భద్రాద్రి జిల్లా బీసీ బిడ్డలు కదలి రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు కొరకై వాడవాడలా ఏకమవ్వాలని తెలిపారు. బిసి సామాజిక వర్గానికి జరిగే అన్యాయాన్ని ఎదిరించేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమించి ఆగస్టు 25న ధర్నా చౌక్ లో గల ఇందిరా పార్క్ వద్ద జరిగే సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని కోరారు.

## పోగొట్టుకున్న ఫోన్ లు అందజేత



**బూర్గంపహాడ్,ఆగస్టు22(ప్రజా జ్యోతి ):** బాధితులు పోగొట్టుకున్న చరవాణులను స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మేడా ప్రసాద్ శుక్రవారం అందజేశారు. చరవాణులు పోగొట్టుకున్న వారు ఆందోళన చెందవద్దని, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుక్కొని తిరిగి అప్ప చెప్పడం జరుగుతుందని ఆయన సూచించారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు ఇటీవల సెల్ ఫోన్లు పోగొట్టుకోగా వారందించిన ఫిర్యాదుల మేరకు ప్రత్యేక పోర్టల్ ద్వారా వాటి జాడ కనుక్కొని బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ స్వామి పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహానికి అభిషేకం





**గుండాల. ప్రజా జ్యోతి 22:** ఆంజనేయ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు మండల కేంద్రంలోని ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట నిర్వహించి సంవత్సరం పూర్తయి న రోజును ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఘనంగా అభిషేక నిర్వహించారు విగ్రహ దాత తిరుక్కుల్లూరి వెంకటేశ్వర్లు హరిప్రియ దంపతులు పాలు పూలతో అభిషేకం నిర్వహించిన అనంతరం గ్రామస్తులు అభిషేక కార్యక్రమంలో పాలుపంచుకున్నారు గుండాల రామాలయం ముందు ఆంజనేయ విగ్రహానికి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మానాల వెంకన్న కోడూరి శ్యామ్ యాసారపు సురేష్ గుండెబోయిన లక్ష్మణ్ పిల్లి కృష్ణ గడ్డం సాయి బత్తిని సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి తాసిల్దార్ కు బిజెపి వినతి



**గుండాల.ప్రజా జ్యోతి 22 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం పెదవి విప్పడం లేదని హామీలను అమలు చేయాలని కోరుతూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఇల్లందు కన్వీనర్ బలగాని గోపికృష్ణ గుండాల మండల అధ్యక్షులు సోలం సతీష్ రాధాకృష్ణ నరేష్ ప్రకాష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లింగగూడెం పాఠశాల సమస్యలు పరిష్కరించండ పిడిఎస్ యు

గుండాల ప్రజాజ్యోతి 22. లింగగూడెం ప్రాథమిక పాఠశాల లో సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్ యు నాయకులు ప్రేమ్ కుమార్ లోకేష్ హేమంత్ లో ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు శుక్రవారం లింగగూడెం పాఠశాలను సందర్శించి సమస్యలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నట్లు వారు ఆ ప్రకటనలో తెలిపారు పాఠశాల కురుస్తుందని సరిపడా గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల అపరిశుభ్రంగా ఉందని వానొస్తే వలవల అన్నట్లు పాఠశాల దర్శనమిస్తుందన్నారు లింగగూడెం పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేసి విద్యార్థుల న్యాయం చేయాలని వారు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు

# ప్రజా పాలనలో పనుల జాతరతో మరింత అభివృద్ధి

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్, ఆగస్టు23, (ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పనుల జాతరతో మరింత అభివృద్ధికి నాంది పలికారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సందెళ్ల రామాపురంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం ,మొరంపల్లి బంజర గ్రామంలో రైతుకు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రేకుల షెడ్ ప్రారంభోత్సవం, బూర్గంపహాడ్ గ్రామంలోని రామాలయం ముందు సుమారు ఎనిమిది లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభం, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకి వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్ పథకం, సబ్సిడీ గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ కూలీ మహిళలకు రైతు ఆత్మీయ భరోసా, రైతులకు రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు ఇప్పటికే ప్రవేశపెట్టి ప్రతి ఒక్క పథకం ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో గడిచిన సంవత్సరంలో అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్య పడొద్దు అని దశల వారీగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ ప్రసాద్, పిఆర్డిఈ వెంకటేశ్వరరావు, పిఆర్ఏఈ చారి, సిడిపిఓ రేవతి, ఏపీవో విజయ లక్ష్మి, నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మంద నాగరాజు, ఎడమ కంటి పిచ్చిరెడ్డి, నాయకులు బాదం రమేష్ రెడ్డి చల్లా వెంకట నారాయణ, యువజన నాయకులు భజన ప్రసాద్, కైపు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ యువజన అధ్యక్షులు నిమ్మల హరీష్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుణుకు రాము, సా రెడ్డి అశోక్ రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి,శనగ కిషోర్, చిప్పా రాజు ,దాసరి సాంబ, గాదె వెంకటేశ్వర రెడ్డి, చిలంకూరి భాస్కర రావు, పాలెం లక్ష్మిరెడ్డి, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, చంచలపు శ్రీనివాస రావు, పూజారి సర్వేశ్వరరావు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## విజయ కాలనీలో ఆరోగ్య శిబిరం



**చర్ల, ఆగష్టు 22(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం కొయ్యురు ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో విజయ కాలనీలో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ ఆరోగ్య శిబిరంలో 52 మంది వివిధ చిరు వ్యాధులకు వైద్యం తీసుకున్నారు. అనంతరం విజయ కాలనీలో ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు చేసి వైద్యం అందించడం జరిగినది. గ్రామంలో జరుగుతున్నటువంటి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. ఈ సందర్భగా డాక్టర్ హారిక మాట్లాడుతూప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రై డే పాటించాలని. దోమల కుట్టకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. షుగర్ ,బీపీ వ్యాధిగ్రస్తులు తప్పకుండా ప్రతిరోజు మందులు వాడాలని వ్యాయామం చేయాలని. టెస్టులు కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ, వెంకట్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ తులసి, హెల్త్ అసిస్టెంట్ స్వరూప, ఆశా కార్యకర్త ఉషారాణి పాల్గొన్నారు.

## పనుల జాతర@2025



**పాల్వంచ (రూరల్), ఆగష్టు 22,ప్రజా జ్యోతి:** ఇందిరా మహిళా శక్తి–ఉపాధి భరోసా ద్వారా పశువుల పాకలు,గొర్రెల షెడ్లు,కంపోస్టు గుంతలు, కోళ్ల ఫారా లు,నిర్మించుకోవాలని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సూచించారు. జగన్నాథపురం గ్రామపంచాయతీలో పనుల జాతర గ్రామసభలో పాల్గొని మాట్లాడటం జరిగింది.రైతులు హార్టికల్చర్ ప్లాంటేషన్,ఫారం పాండు నిర్మాణాలు,ఊట కుంటలు, పొలాలకు బాటలు వేసుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా జగన్నాథపురం,తోగూడెం గ్రామ పంచాయతీలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు నాడప్ కంపోస్ట్ నిర్మాణం,ఇంకుడు గుంతల నిర్మాణం,పశువుల షెడ్లు,కోళ్ల ఫారం పనులకు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీఓ పోరండ్ల రంగా,ఈసీ పుల్లయ్య, కార్యదర్శులు రవి,క్షేత్ర,సాంకేతిక సహాయకులు శ్రీను సుజాత, శంకర్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఉపాధి పనుల జాతర లో భాగంగా.





**జూలూరుపాడు, ఆగష్టు 22(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని దండమిట్ట తండా గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే రాందాసు నాయక్ ఉపాధి పనుల జాతరలో భాగంగా 90000 విలువచేసే పశువుల షెడ్డును ప్రారంభించారు. గిరిజన మహిళ రైతు ఏర్పాటు చేసుకున్న డైరీ యూనిట్కు ఉపాధి హామీ పనుల్లో భాగంగా 90000 ప్రభుత్వం మంజూరు చేసింది. డైరీలో ఏర్పాటుచేసిన నీటి తొట్టెలను సైతం ఎమ్మెల్యే పరిశీలించి రైతును అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి పనులతో పాటు స్వయం శక్తిని సైతం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా వచ్చే ఆదాయం కూడా అధికంగానే ఉంటుందని కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యం చేసుకోవచ్చని అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని సమస్యలను ఒక్కొక్కటిగా తొలగించుకుంటున్నారని అన్నారు పేదవారికి ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ రైతు భరోసా రుణమాఫీ కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ కాలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో తాళ్లూరు రవి పశు వైద్యాధికారి బద్దులాల్. ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావు నాయకులు మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ గిరిజన మహిళలు స్వశక్తితో ఎదగాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్





**భద్రాచలం, ఆగస్టు 22,ప్రజాజ్యోతి :** ఆదివాసీ గిరిజన మహిళలు స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వివిధ రకాల అటవీ ఉత్పత్తులతో పౌష్టికరమైన ఆహార పదార్థాలు తయారు చేసి ఎవరి మీద ఆధారపడకుండా దళారీల బారిన పడి మోసపోకుండా ఆర్థికంగా ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎంఎస్ఎంఈ యూనిట్ గిరిజన మహిళలు తయారు చేసిన న్యూట్రిమిక్స్ ఉత్పత్తులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డు, సబ్బులు, షాంపూలు, ఇతర తినుబండారాలను ఐటీసీ అధికారుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం పీవో రాహుల్ మాట్లాడుతూ కొంత మంది మహిళలు సొసైటీగా ఏర్పడి గిరిజనులకు ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల వస్తువులను సొంతంగా తయారు చేసి అమ్మకాలు జరపుకొని జీవనోపాధి పెంపొందించుకోవడంతో వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక పది మందికి ఉపాధి కల్పించిన వారవుతారని అన్నారు. అనంతరం వివిధ వస్తువుల బ్రాండింగ్, క్వాలిటీ కంట్రోల్ కోఆర్డినేటరు గౌస్ మాట్లాడుతూ గిరిజన మహిళలు తయారు చేసే వివిధ రకాల తినుబండారాలు ప్యాకింగ్, డిజైనింగ్ ప్రజలు ఆకర్షించే విధంగా తయారు చేసి దేశం మొత్తం విస్తరించేలా ప్యాకింగ్ డిజైనింగలో మహిళలకు మంచి సలహాలు సూచనలు అందించి వారి యూనిట్లను లాభాల బాటలో నడిపించేలా మా వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిద్రాజు, ఐటీసీ మేనేజరు చంగ్రావు, జేడీఎం హరికృష్ణ, ఎంఎస్ఎం యూనిట్ మహిళలు పాల్గొన్నారు.

## నర్సాపురం పాఠశాలకు గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా బెక్కంటి శ్రీనివాసరావు



**భద్రాచలం , ఆగష్టు 22,ప్రజాజ్యోతి :** దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెక్కంటి శ్రీనివాసరావు గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా నియమితులయ్యారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో భాగంగా, ఇప్పటివరకు అదే పాఠశాలలో యఫ్ ఏ సి (అదనపు బాధ్యతలు) హెడ్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు పూర్తిస్థాయి గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా పదోన్నతి లభించింది.ఇందుకు సంబంధించి ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయగా, శ్రీనివాసరావు శుక్రవారం నాడు లాంఛనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. విద్యారంగంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని చాలా గొప్పదని ఉపాధ్యాయులు అన్నారు .ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు బెక్కంటి శ్రీనివాసరావుకు ఘనంగా అభినందనలు తెలిపారు. పదోన్నతి పొందిన ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల మరింత అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేస్తానని, అందరి సహకారంతో ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాధికారులు, ఉపాధ్యాయులు హాజరై శ్రీనివాసరావును అభినందించారు.

## గిరిజన గ్రామాలకు సింగరేణి నుంచి సోలార్ ఎల్ఈడి లైట్లు



**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 22 (ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం ఏరియాలోని పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం గ్రామాల గుత్తికోయ తెగ ప్రజలకు సింగరేణి సంస్థ సోలార్ ఎల్ ఈడి స్ట్రీట్ లైట్లు పంపిణీ చేసింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పి&పి) కే. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొత్తం 12 ఎల్ ఈడి లైట్లు పంపిణీ చేయగా, వీటిని అవసరమైన ప్రదేశాల్లో అమర్చుకొని వాడుకోవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. భవిష్యత్తులో కూడా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభ్యర్థన మేరకు సీఎండీ ఎన్. బలరాం ఆదేశాలపై ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. ఈ లైట్ల పంపిణీకి ప్రత్యేకంగా సహకరించిన 2టౌన్ సిఐ డి. ప్రతాప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ (పి&పి) కొత్తగా అనుమతులు పొందిన వీకే కోల్ మైన్ సైట్‌ను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకుడు జే. గట్టయ్య, ఐఎన్‌టియూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్‌రావు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమాజసేవే ధ్యేయంగా ప్రజలతో పనిచేస్తాం

- జనసేన మండల అధ్యక్షుడు రహీం



**దమ్మపేట, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి ):** మెగాస్టార్ చిరంజీవి చూపిన మార్గంలో ప్రజలతో కలిసి పనిచేస్తూ ,సమాజసేవే ధ్యేయంగా ముందుకు సాగిపోతామని జనసేన మండల అధ్యక్షుడు షేక్ రహీం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జనసేన జెండాదిమ్మె వద్ద అధ్యక్షుడు రహీం,ఉపాధ్యక్షుడు చందు ఆధ్వర్యంలో పద్మభూషణ్ చిరంజీవి 70వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ముందుగా అభిమానులు భాణా సంచా కాల్చుతూ ,జై చిరంజీవ ,జై పవన్ అంటూ సంతోష సంబరాలు చేసుకున్నారు. అనంతరం అభిమానుల సందడి నడుము కోలాహలంగా చిరంజీవి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. పలువురుకి మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రహీం ,చిరంజీవి ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షుడు యార్లగడ్డ ఈశ్వరరావులు మాట్లాడుతూ ఎన్నో రక్తదాన శిభిరాల ద్వారా మెగాస్టార్ అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని వారికి చిరంజీవి పై ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. సినీమా జీవితంలో చరిత్ర సృష్టించిన మగమహారాజు అనే పదం కేవలం చిరంజీవి కే దక్కుతుందని ఆనందం వ్యక్తం చేశారు. నేడు 70 వ వసంతంలోకి అడుగు పెట్టిన చిరంజీవి మునుముందు రోజుల్లో రాజకీయ జీవితంలో కూడా తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని పొందాలని ఆకాంక్షించారు. సినీ జీవితంలో తనకు తానే సాటిగా పలువురి మన్ననలు అందుకోవడం ఆ పద్మభూషణుడైన చిరంజీవికే చెల్లిందని కొనియాడారు. కార్యక్రమంలో అభిమానులు తోట మల్లేశ్వరరావు ,నాగు ,షణ్ముఖ్ ,వినోద్ ,గంగాధర్ శ్రీనివాస్ ,సత్యంబాబు , రామారావు ,గట్ల శ్రీనివాస్, బజ్జూరి శ్రీనివాస్ ,సతీష్ ,జగన్ పాల్గొన్నారు.

## పెద్ద వెంకటాపురం గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం



**ఆళ్ళపల్లి. ఆగస్టు22. ప్రజా జ్యోతి:** ఆళ్లపల్లి మండల పరిధిలో శుక్రవారం డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో గోత్తికోయ నివాసాలు ఉండేటువంటి. పెద్ద వెంకటాపురం గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ క్యాంప్ నందు జ్వరాలు ఉన్నటువంటి వారిని టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగింది అదేవిదంగా బాలింతలను, గర్భిణీ స్త్రీలను పరీక్షించి మందులు, అదేవిదంగా సూచనలు చెయ్యడం జరిగింది వర్షా కాలంలో చిన్నపిల్లలకు జ్వరం, జలుబు, దగ్గు వంటి వాటి బారినపడకుండా ఆరోగ్య సూచనలు అదేవిదంగా సిరపులు ఇవ్వడం జరిగింది .ఈ మెడికల్ హెల్త్ క్యాంప్ నందు ఏఎన్ఎం సుగుణ, హెల్త్ అసిస్టెంట్ నరేష్, ఆశ దేవకుమారి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనుల జాతరలో పాల్గొన్న- ఎమ్మెల్యేకోరం




**టేకులపల్లి,ఆగష్టు22,ప్రజాజ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల 2025 జాతర మండలం టేకులపల్లి, దాసుతండ, కోయగూడెం, గ్రామాలలో ఈజీఎస్ పథకం కింద నిర్మించిన పశువుల షెడ్లను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శుక్రవారం ప్రారంభించినారు. కొత్తగూడెం లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన,మూడు పంచాయతీలలోని గ్రామస్తులకు ఉపాధి హామీ పథకంలో చేపట్టి పండ్ల తోటలు పెంపకం, పశువుల,మేకల, కోళ్ల షేడ్ ల ఏర్పాటు గురించి వివరించినారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏఎంసీ చైర్మన్ రాంబాబు,టేకులపల్లి పిఏసిఎస్ చైర్మన్ లక్కినేనీ సురేందర్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగిలాల్,ఎంపీడీవో బైరు మల్లేశ్వరి, ఎంపీఓ, ఏపీఓ, ఈసి, కార్యదర్శులు ఎఫ్ఏలు, టిఏలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాండురంగాపురంలో @పనుల జాతర



**పాల్వంచ (రూరల్ ), ఆగష్టు 22,ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలంలో పాండురంగాపురం తండా గ్రామపంచాయతీలో పనుల జాతర 2025 భాగంగా గ్రామసభ నిర్వహించటం.ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శి,గ్రామపంచాయతీ మల్టీ పర్పస్,పేసా మొబిల్లిజర్,మాజీ ఎంపీటీసీ,మాజీ వార్డ్ మెంబర్స్, మహిళలు,యూత్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## సీనియర్ కారోబార్ మూడు బిచ్చుని సన్మానించిన- ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,ఆగష్టు22,ప్రజాజ్యోతి :** టేకులపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సీనియర్ కారోబార్ మూడు బిచ్చును స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం శాలువాతో సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడు తూ ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ ప్రజలకు సేవలు అందిస్తున్నటువంటి కారోబార్ బిచ్చు తెలియని వారంటూ ఎవరూ లేరని వారు అన్నారు. బిచ్చు సేవలు గ్రామం ప్రజలు మరెన్నో అందించాలి. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ అందించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

## భద్రాచలం తహసీల్దారుగా దానియాల వెంకటేశ్వర్లు పూర్తి బాధ్యతలు స్వీకరణ



**భద్రాచలం, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:** భద్రాచలం తహసీల్దారుగా ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న దానియాల వెంకటేశ్వర్లు శుక్రవారం పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించారు. గత ఆరు నెలలుగా భద్రాచలం తహసీల్దారు దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న దానియాల వెంకటేశ్వర్లుకు జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానని తెలిపారు. భద్రాచలం ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో బంగారు పతకం సాధించిన కిన్నెరసాని విద్యార్థులు

- **అభినందించిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్.**



**భద్రాచలం, ఆగస్టు 22,ప్రజాజ్యోతి :** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం కైవసం చేసుకున్న కిన్నెరసాని మోడల్ స్కూల్ విద్యార్థులను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పీవో) బి. రాహుల్ అభినందించారు. విద్యార్థులు జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, ఈ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైన తొమ్మిదవ తరగతి విద్యార్థులు రిషివర్మ, వెంకన్నబాబులు జాతీయస్థాయిలో కూడా రాణిస్తే చైనాలో జరిగే ప్రపంచ వాలీబాల్ కప్‌కు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరచడానికి కృషి చేసిన పీడీ సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, కోచ్ వాసులను పీవో ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను మరింత ప్రోత్సహించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కృషి చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో కూడా క్రీడల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు, వార్డెన్ వెంకటేశ్వర్లు, పీడీలు బాల సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, కోచ్ వాసు పాల్గొన్నారు. ఈ విజయం భద్రాచలం ప్రాంత విద్యార్థులకు, క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ఆయన అన్నారు.

## గోదావరి వరద ఉధృతి తగ్గుముఖం

- **మూడు ప్రమాద హెచ్చరికలు ఉపసంహరణ**



**భద్రాచలం, ఆగస్టు 22,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరి నది క్రమంగా శాంతించింది. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో భద్రాచలం వద్ద విధించిన మూడు ప్రమాద హెచ్చరికలను సబ్‌కలెక్టర్ మునాల్ శ్రేష్ఠ ఉపసంహరించారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయానికి గోదావరి నీటి మట్టం 42.8 అడుగులకు చేరుకుంది. శనివారం ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 35 అడుగులకు చేరవచ్చని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 7.93 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. వరద తగ్గడంతో దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని రహదారులపై చేరిన వరద నీరు తొలగిపోవడంతో రాకపోకలు పునరుద్ధరించారు. తూరుబాక గ్రామం వద్ద డైవర్షన్ రోడ్డు బురదమయంగా మారడంతో దాన్ని పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయి. ఈ వరద కారణంగా ప్రభావితమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది. అధికారులు తాత్కాలిక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన ఆహారం, మందులు అందిస్తున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా ప్రజలకు అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇచ్చారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి 'ఉద్దీపకం వర్క్‌బుక్-2': ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం, ఆగస్టు 22,ప్రజాజ్యోతి :** గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, విద్యాభ్యాసం మెరుగుపరచడానికి 'ఉద్దీపకం వర్క్‌బుక్-2'ను ప్రవేశపెట్టడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ప్రతి పాఠశాలలోనూ ఉపాధ్యాయులు విద్యార్థుల చేత ఈ వర్క్‌బుక్‌ను సక్రమంగా సాధన చేయించేలా స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ (ఎస్సీఆర్పీ)లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం పీఎంఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఎస్సీఆర్పీలతో 'ఉద్దీపకం వర్క్‌బుక్-2' అమలు కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం 'ఉద్దీపకం వర్క్‌బుక్'ను జీపీఎస్ (గురుకుల ప్రాథమిక పాఠశాలలు) పాఠశాలల్లో ప్రవేశపెట్టడం వల్ల గిరిజన పిల్లల విద్యాభ్యాసం చాలా వరకు మెరుగుపడిందని తెలిపారు. ఈ సంవత్సరం జీపీఎస్ పిల్లలతో పాటు, ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా విద్యాభ్యాసం బలోపేతం చేయడానికి 'ఉద్దీపకం వర్క్‌బుక్-2'ను ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలకు సరఫరా చేశామని అన్నారు. సంబంధిత ఎస్సీఆర్పీలు తమ పరిధిలోని జీపీఎస్ పాఠశాలలకు పర్యవేక్షణకు వెళ్లినప్పుడు ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థుల చేత ఈ వర్క్‌బుక్‌ను చేయిస్తున్నారా లేదా అని గమనించాలని సూచించారు. విద్యార్థులు రాసిన వర్క్‌బుక్‌లను పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే ఉపాధ్యాయులతో చెప్పించి సరిదిద్దాలని అన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఏటీడీవో డివిజన్ల వారీగా 'టీఎల్‌ఎం మేళా'ను 'ఉద్దీపకం వర్క్‌బుక్'పై నిర్వహించడం జరుగుతుందని, ఈ మేళాలు విజయవంతమయ్యేలా ఎస్సీఆర్పీలు బాధ్యత వహించాలని తెలిపారు. ఎస్సీఆర్పీలు అందరూ నిజాయితీగా, నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వారి పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించాలని ఏసీఎంవోకు ఆదేశించారు. దసరా లోపు 'ఉద్దీపకం వర్క్‌బుక్-2' నిర్వహణ కచ్చితంగా పూర్తి కావాలని, ముఖ్యంగా చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిని లక్ష్యంగా చేసుకొని వర్క్‌బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. జీపీఎస్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఎవరైనా తమ మాట వినకపోతే డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణికి కానీ, ఏసీఎంవోకు కానీ తెలియజేయాలని అన్నారు. ప్రతిరోజూ తమ ఫీడ్‌బ్యాక్‌ను తప్పనిసరిగా కార్యాలయానికి పంపించాలని చెప్పారు. ఈ సంవత్సరం 'ఉద్దీపకం వర్క్‌బుక్-2' అసైన్‌మెంట్ పరీక్షలను ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థ (ఎన్‌జీవో)ల ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ముందుగా వర్క్‌బుక్‌ను పూర్తిగా చదువుకొని, ఆ తర్వాతనే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంవో రమేష్, ఎస్సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి ):** అశ్వారావుపేట నియోజకవర్గం,దమ్మపేట మండలం, పెద్దగొల్లగూడెంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో దమ్మపేట మండల ఫోటో మరియు విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖమ్మం, భద్రాద్రి జిల్లా స్థాయి ఫోటో గ్రాఫర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేశారు.అనంతరం క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు.నిర్వాహకులు ఏర్పాటు చేసిన మొక్కలను క్రీడా ప్రాంగణంలో నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని,క్రీడల వల్ల అనేక లాభాలు ఉన్నాయని,రాజకీయాలలో,క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,గెలిచినా ఓడినా ప్రయత్నాన్ని మాత్రం ఆపకూడదని,గత బిఆర్‌ఎస్ పాలనలో ప్రతి పంచాయతీలో క్రీడా మైదానాలు ఉండాలనీ ఆ నాటి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు అద్భుతమైన నిర్ణయం తీసుకోవడం వల్లనే నేడు మనం ఇంత ప్రశాంతకరమైన వాతావరణంలో అద్భుతమైన క్రీడాప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోగలుతున్నామని,స్థానికులు ఇంకా ఈ క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.తప్పకుండా మూడు సంవత్సరాల తర్వాత తరువాత మళ్ళీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వస్తుందని, క్రీడా ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దారా యుగంధర్,మాజీ వైస్ MPP దారా మల్లికార్జునరావు,అంకత ఉమా మహేశ్వర రావు,రావుల శ్రీను,జలగం వాసు,మహిళా నాయకురాలు యాట్ల వెంకమ్మ,అబ్దుల్ జిన్నా,రావూరి వీరయ్య,దారా రాము తదితరులు ఉన్నారు.

## పట్టణ అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం

- **అశోక్‌నగర్‌లో కల్వర్టు నిర్మాణం మరిచిన అధికారులు**
- **గుత్తేదారుడిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం )డిమాండ్**



**భద్రాచలం, ఆగస్టు 22:** వర్షాలు, వరదలతో పట్టణంలో విష జ్వరాలు వ్యాపిస్తున్నప్పటికీ, అభివృద్ధి పనుల్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వి. నర్సారెడ్డి ఆరోపించారు. పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ(ఎం) 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా అశోక్‌నగర్ రాఘవేంద్ర హోటల్ సందులో కల్వర్టు నిర్మాణం కోసం కాలువ తవ్విన రెండు నెలల తర్వాత కూడా పనులు పూర్తి కాకపోవడంతో మురుగునీరు నిలిచి దోమలు, పందులు తిరుగుతున్నాయని స్థానికులు సిపిఐ(ఎం) బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల కాంట్రాక్టు తీసుకున్న గుత్తేదారుడు సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అనేక సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కల్వర్టు నిర్మాణం కోసం కాలువ తవ్వి రెండు నెలలు అవుతున్నప్పటికీ పనులు పూర్తి చేయని గుత్తేదారుడిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారులకు గుత్తేదారులపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదా అని ఆయన అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే అశోక్‌నగర్ కల్వర్టును పూర్తి చేయకపోతే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని నర్సారెడ్డి హెచ్చరించారు. అశోక్‌నగర్ కాలనీలో అనేక సమస్యలు పేరుకుపోతున్నా కనీసం ఏ ఒక్క అధికారి కూడా ఆ వైపు రావడం లేదని ఆయన అన్నారు. వెంటనే పంచాయతీ అధికారులు కాలనీలో పర్యటించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, నిర్మాణంలో ఉన్న కల్వర్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, శాఖ కార్యదర్శి పుణ్యవతి, జిల్లా కమిటీ సభ్యురాలు వై. పూర్ణిమ, నాయకులు ఘనపతమ్మ, గుండ్ల రాణి, సూరమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.